రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ షో ను ప్రారంభించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

2



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శనివారం 26-10-2024
పేజీలు : 16

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేది జర్నలిజం

- విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు
- ప్రజా సంక్షేమ పథకాలను జర్నలిస్టులు ప్రజలకు చెరవేయాలి
- జర్నలిస్టు రాసే ప్రతి వార్త పేద ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి
- సంతల్లో,మండల కేంద్రంలో మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలి
- ఎంపీ రఘునందన్ రావు




**మెదక్ (ప్రజాజ్యోతి )**
స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం జర్నలిస్టులకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో "వార్తలప్" వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్తలప్ కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా వార్తలు ప్రచురించాలన్నారు. విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, జర్నలిస్టులు రాసే ప్రతి వార్త పేద వాళ్లకు ఉపయోగకరంగా ఉండేలా అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఏర్పడిన సంతల్లో మండల కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు అవసరాల నిమిత్తం వచ్చే విద్యార్థినిలు మహిళల కు మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి వాటిపై వార్తలు రాసి సమాజానికి జర్నలిస్టులు మేలు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జర్నలిజం చాలా పవిత్రమైందని , నిజమైన వార్తలు ప్రచురించాలని, సమాజంలో ఉన్న వివక్ష, మూఢనమ్మకాలు సామాజిక బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా వార్తలు రాయాలని ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణ కాంత్ ,శివ చరణ్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, డి పి ఆర్ వో రామచంద్ర రాజు,బాబురావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ ఇంచార్జి ఏఈ

- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఈగా ఉన్న రాజశేఖర్
- రూ.50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ ఏసీబీకి చిక్కిన ఏఈ
- వివరాలు వెల్లడించిన మేడ్చల్ జిల్లా రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్

వివరాలు 2లో



2

## పంట పొలాలలో కాలుష్యపు నీరు వదిలితే ఆందోళన చేపడతా

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

# పంట పొలాలలో కాలుష్యపు నీరు వదిలితే ఆందోళన చేపడతా

## ఈ అంశంపై స్పీకర్ కు లేఖ రాస్తా

## జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**ప్రజా జ్యోతి అక్టోబర్ 25 జడ్చర్ల :-**

జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ లో నిర్వహిస్తున్న పలు కంపెనీలు కాలుష్యపు నీరు వ్యవసాయ పొలాల్లోకి చెరువుల్లోకి వదులుతు రైతుల పంటలను నాశనం చేస్తున్నారని మరోసారి కాలుష్యపు నీళ్లు వ్యవసాయ పొలాల్లోకి వదిలితే అరవిందో పరిశ్రమను కాల్ చేస్తానంటూ పరిశ్రమ యజమాన్యానికి ఘాటుగా హెచ్చరించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శుక్రవారం జడ్చర్ల పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ లో నిర్వహిస్తున్న పలు పరిశ్రమలు రైతుల వినాశనమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తుందని తాను గత అసెంబ్లీలో సెజ్ లోని పలు పరిశ్రమలు కాలుష్యపు నీరు రైతుల వ్యవసాయ పంట పొలాల్లోకి చెరువుల్లోకి వదులుతున్నారని దీని ద్వారా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవడంతో పాటు చెరువులో ఉన్న చేపలు మృత్యువాత పడడంతో ముదిరాజులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని వెంటనే పరిశ్రమల నుండి విడుదల అయ్యే కాలుష్య పునీరును పరిశ్రమల యజమానులు వ్యవసాయ పొలాల్లోకి చెరువుల్లోకి వదలకుండా పొల్యూషన్ కంట్రోల్ అధికారులు చర్యలు చేపట్టాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించిన వారం వ్యవధిలోనే మరల వ్యవసాయ పొలాల్లోకి చెరువుల్లోకి అరవిందో కంపెనీ శిల్ప కంపెనీ హెటిరో కంపెనీ తదితర కంపెనీ యజమానులు కాలుష్యపు నీరుని వ్యవసాయల పొలాల్లోకి వదులుతూ తమ రాక్షస ఆనందాన్ని పొందుతున్నారని తాను అసెంబ్లీలో ప్రస్తావించిన కూడా మరల పరిశ్రమల యజమానులు కాలుష్యపు నీటిని వ్యవసాయ పొలాల్లోకి వదలడంపై పొల్యూషన్ కంట్రోల్ అధికారుల నిర్లక్ష్యంపై వారి వ్యవహారం తీరుపై స్పీకర్ కు లిఖితపూర్వకంగా తనే స్వయంగా లేఖ అందిస్తానని అరబిందో, హెటిరో, శిల్ప, తో పాటుపలు పొల్యూషన్ కంపెనీల యజమాన్యం ఏదైనా డబ్బుతో కొనాలని చూస్తే కుదరదని జడ్చర్ల లో ఉన్నది ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అని రైతులకు అన్యాయం చేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని అని తాను ఎంతవరకు అయినా సరే రైతుల పక్షాన పోరాడతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.




# రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ షో ను ప్రారంభించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** ఉత్తేజకరమైన రియల్ ఎస్టేట్ ప్రాపర్టీలను ఆవిష్కరించిన నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నేటి నుంచి మూడు రోజుల ప్రాపర్టీ షో 75 మందికి పైగా బిల్డర్లు, డెవలపర్లు, ఆర్థిక సంస్థలతో నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో ఈరోజు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ప్రతి వర్గం కస్టమర్‌ల బడ్జెట్/ స్థానా నికి సరిపోయే విభిన్నమైన ప్రాపర్టీలను కలిగిన నారెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఉత్తంకుమార్ రెడ్డి ఇరిగేషన్ ఫుడ్ సివిల్ సప్లై గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మంత్రి, విజయసాయి మేక ప్రెసిడెంట్ ఆఫ్ నారెడ్కో తెలంగాణ, కె శ్రీధర్ రెడ్డి నారెడ్కో తెలంగాణ జనరల్ సెక్రెటరీ, ఎల్ ఎన్ వై కిషోర్ మాజీ వైస్ ప్రెసిడెంట్, నారెడ్కో , వెంకటేశ్వరరావు ట్రెజరర్, కాళీ ప్రసాద్ దామెర వైస్ ప్రెసిడెంట్, హరిబాబు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్, నారెడ్కో తెలంగాణ తెలంగాణ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో మూడు రోజుల పాటు కొనసాగనుంది. 2024 అక్టోబర్ 25, 26 %ు% 27 తేదీలలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో హాల్ నెం. 4లో ఈ ప్రదర్శనను సందర్శకులు సందర్శించవచ్చు. ఈ సందర్భంగా నారెడ్కో తెలంగాణ ప్రెసిడెంట్ విజయ సాయి మేకా మాట్లాడుతూ, “హైదరాబాద్ అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తోంది. దాని ఫలితాలను రియల్ ఎస్టేట్ రంగం పొందుతోంది. కొనసాగుతున్న మౌలిక వసతుల అభి వృద్ధి, మెరుగైన అనుసంధానతతో, నగరంలోని సబ్‌మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయి.హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం లేదు. నారెడ్కో తెలంగాణ 14వ ప్రాపర్టీ షో నగ రం అంతటా ఉన్న డెవలపర్లతో ఒకే పైకప్పు క్రింద కలుసుకునే అవకాశాన్ని అందిస్తోంది” అని అన్నారు.

# ఐక్యతతోనే రెడ్డి సంఘాల సమస్యలకు పరిష్కారం

**రెడ్డి సంఘాల ఐక్య వేధిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి**

**సిద్దిపేట జిల్లా రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడిగా బాపురెడ్డి నియామకం**



**సిద్ధిపేట రూరల్ ప్రజాజ్యోతి:** రెడ్డిలకు ఎదురవుతున్న సమస్యలు ఐక్యతతోనే ఉండి పరిష్కారించుకోవాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్ధిపేట రూరల్ మండలం ఇర్కోడు శివారులోని లావణ్య గార్డెన్ లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షునిగా దొంగల బాపురెడ్డి ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా కడారి మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోకల శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నక్కల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల బాపిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా కొండి రాజురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పన్యాల మనోహర్ రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్గా కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ రెడ్డి నియమక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మాని లింగారెడ్డి, పన్యాల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజును సన్మానించిన వాసవి క్లబ్

## కళా సేవలు అద్భుతం: క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారికి శేఖర్




**రాయపోల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి**

అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్బంగా కళా రంగంలో 30 సంవత్సరాలనుండి వేలాది రకాలుగా వేలాది చిత్రాలను చిత్రించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు కళ అద్భుతం అన్నారు. చిత్రాన్ని చిత్రించి ఒక మంచి సందేశం ఇవ్వడం అయన గొప్పతనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు జగ్గయ్య గారికి శేఖర్, గంగిశెట్టి వెంకటేష్, గంగ రమేష్, సిరిపురం సత్యనారాయణ, తెరల రాజు, సిద్ది రామచంద్రం, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, బుస్సా నితిష్, మల్యాల వెంకటేష్, బెజగామ రాము, గార్గు దీపక్, గంగిశెట్టి భాస్కర్, గంప సాయికుమార్, గుడాల కిరణ్, ఎర్రం విక్రాంత్, సమన్వి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏపీఎం యాదగిరి**

-

రాయపోల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతిరైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఐకెపి ఎపిఎం యాదగిరి పేర్కొన్నారు. మండలంలోని తిరుమలాపూర్ నర్సంపల్లి మాచిన్ పల్లి కోనాపూర్ గ్రామాలలో శుక్రవారం వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలను ఏపీఎం యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ ఇంచార్జి ఏఈ

**ఘట్కేసర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**

ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయ ఇంచార్జి ఏఈ, ప్రస్తుత బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ రాజశేఖర్ రూ.50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా అతని ఇంట్లో ఏసీబీకి చిక్కాడు. మేడ్చల్ జిల్లా రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో లక్ష్మీ నరసింహా చెరువులో వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసే క్రేన్ల కాంట్రాక్టర్ ని బిల్లు విషయంలో కాంట్రాక్టర్ వద్ద ఏఈ డబ్బులు డిమాండ్ చేశారని తెలిపారు. కాంట్రాక్టర్ వద్ద ఏఈ రూ.లక్షన్నర డిమాండ్ చేస్తే కాంట్రాక్టర్ రూ.70 వేలు ఇస్తానని చెప్పి ఒప్పందం కుదుర్చుకున్నారు. డబ్బులు రూ.50 వేలు తీసుకుంటూ ఇంట్లో ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇదే విషయంపై వర్క్ ఇన్స్ పెక్టర్ సన్నీ రూ.30 వేలు లంచం తీసుకున్నట్టు విచారణలో తేలింది. ఏఈ రాజశేఖర్ ను, వర్క్ ఇన్స్ పెక్టర్ సన్నీని అదుపులోకి తీసుకున్నారు. ఇంకా ఇందులో ఎవరి హస్తం ఉందో అనే కోణంలో విచారణ జరుపుతున్నట్టు డీఎస్పీ తెలిపారు.



## చన్వెల్లి గ్రామానికి బస్సు సర్వీసు పునరుద్ధరణ

**- బస్సు సర్వీస్ కోసం కృషి చేసిన భీమ్ భరత్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
గత రెండు సంవత్సరాలుగా చనువల్లి గ్రామానికి రద్దయిన బస్సు సర్వీసును చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ చొరవతో అధికారులు పునర్ ప్రారంభించారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి గ్రామానికి బస్సు సర్వీసును షాద్నగర్ డిపో ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి రఘురాంరెడ్డి వెంకటేష్ మాధవరెడ్డి గ్రామ పెద్దలు పాల్గొని బస్సు సర్వీస్ ను ప్రారంభించారు.గ్రామానికి బస్సు రావడంతో గ్రామస్తులు అంత సంతోషించారు. గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గ్రామస్తుల ఇబ్బందులను చూసి తట్టుకోలేక చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ బస్సు సర్వీసును ప్రారంభించడానికి ఎంతో కృషి చేశారని గ్రామస్తుల తరపున బీమ్ భరత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే యాదయ్యకు ఘన స్వాగతం




**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
విదేశీ పర్యటన ముగించుకొని స్వరాష్ట్రానికి చేరుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి అంతర్జాతీయ శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,మార్పల్లీ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పాండు గౌడ్, కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ శంకర్పల్లి డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ ఫుడ్స్ కాలుష్య పరిశ్రమను వెంటనే మూసివేయాలి

**- మేడ్చల్ జిల్లాలో ఘనీభవించిన చికెన్ కేంద్రం**
**- పంట పొలాల్లోకి యథేచ్ఛగా వ్యర్థాల విడుదల**
**- పొలాలు కలుషితం అవుతున్నాయని రైతులు ఆందోళన**







**ఘట్కేసర్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**
ఎస్ఎస్ ఫుడ్స్ కాలుష్య పరిశ్రమను వెంటనే మూసివేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు. ఆ పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యంతో పరిసర గ్రామ రైతులు ఆందోళన పడుతున్నారు. వ్యర్థాలను, కలుషిత నీటిని పంట పొలాల్లోకి వదలడం వల్ల పంట దెబ్బ తింటుందని రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా కీసర మండలం రెడ్డి గూడెం గ్రామంలో సర్వే నెంబర్ 310 లో ఎస్ఎస్ ఫుడ్స్ కే/ఓ సూర్య పౌల్ట్రీ కోడి మాంసం ప్రాసెసింగ్ యూనిట్ ఏడు నెలల క్రితం ఈ పరిశ్రమ ఏర్పాటయింది. ఇక్కడ కోడి మాంసం ప్రాసెసింగ్ చేస్తుంటారు. ఈ తతంగం అంతా రాత్రి 9 తర్వాత మొదలుపెట్టి తెల్లవారుజామున వరకు ముగించేస్తున్నారు. ఈ ప్రక్రియలో విడుదలయ్యే వ్యర్థాలను ఎలాంటి సమాచారం లేకుండా గుట్టుచప్పుడుగా పొలాల్లోకి వదిలేస్తున్నారు. ఒకప్పుడు పచ్చని పంటపొలాలు స్వచ్ఛమైన గాలులు మాత్రమే ఉండే గ్రామంలో, ఈ కంపెనీ ద్వారా వచ్చే వ్యర్థాల వలన అక్కడ కనీసం నిలబడటానికి కూడా వీలులేకుండా దుర్గంధపు వాసన వస్తుంది అని అక్కడ రైతులు అంటున్నారు. పంట పొలాల్లోకి వ్యర్థాలను వదలొద్దు అని ఆ కంపెనీ యజమాన్యానికి పలుమార్లు మొరపెట్టుకున్నా ఎలాంటి స్పందన రాకపోవడంతో స్థానిక రైతు శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ కు చర్య తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.

# సరికొత్త డిజైన్లతో కస్టమర్లను ఆకట్టుకునే సంస్థ మలబార్ గోల్డ్

**దేశ ప్రజలను ఆకట్టుకున్న ఏకైక జ్యువెలరీ మలబార్ గోల్డ్ & డైమండ్స్ సంస్థ**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
వనస్థలిపురం: ప్రపంచంలో అతంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తమ "బ్రైడల్ జువెలరీ షోని మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ వనస్థలిపురం షోరూంలో ప్రారంభించారు ఈ "బ్రైడల్ జుబైలరీ షో 25 అక్టోబర్ నుండి 03 నవంబర్, 2024 వరకు కొనసాగుతుంది. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు ఈ విభిన్నసంస్కృతులు మరియు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాతకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శిచబడతాయి.

భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. ఎన్నోకుటుంబాలు ఎందరో బంధువులు విచేయడం, తమ ఆచార వ్యహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం, ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఆప్యాయతలు , ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక. ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకెళ్తూ, నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొలింది, తన వివాహం తనకెపటికీ సుమధురమని భావించేలా సందేశంతో ముందుకు వచింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విసయపరిచే ఆభరణాల సేకరణలను ఈ



ప్రచారంలో భాగంగా ప్రదరిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ అని స్టోర్ హెడ్ ఇషాక్ గారు తెలిపారు.అంతే కాకుండా, మలబార్ గోల్డ్ డైమండ్స్ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా" మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకునాయి.మలబార్ గోల్డ్ డైమండ్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిరాహకులు తెలియజేసారు.

ప్రతి 50 వేల విలువైన బంగారు ఆభరణాల కొనుగోలుపై 200 మి.గ్రా. గోల్డ్ కాయిన్, ప్రడెడ్, అనభ్ అండ్ పోలీజుర్రెలరీ కొనుగోలుపై 300 మి.గ్రా. గోల్డ్ కాయిన్, డైమండ్ జువెలరీ కొనుగోలుపై 400 మి.గ్రా. గోల్డ్ కాయిన్ ని అదనంగా పొందండి అని తెలియజేశారు . మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 నాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదరక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారానికి 100 శాతం విలువ మరియు వజ్రా భరణాల పై 100% విలువ లభిస్తుంది. బంగారం మార్పిడి పై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మారుతో ధృవీకరించబడిన సభమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగు ణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబాక్ గారెంటీ, నాణత్రను తనిఖీ చేయడానికి కారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. విభిన్న వ్యాపార సమేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వాపౌర సంస్థ మలబార్ గ్రూపు యొక్క కంపెనీ మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవతరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ 360కి పైగా షోరూములు, 14 హూలేజ్ యూనిట్లు, కారాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫాక్టరీలతో భారతదేశం, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు , ఆస్ట్రేలియా, కెనడా ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్కింగ్ కలిగి ఉనది. ప్రస్తుతం ప్రపంచ వాప్తంగా అతి పెద్ద జుబైలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్కగ్లోబల్ పవర్స్ లగ్జరీ గూడ్స్ 2023 రాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మలబార్ గోల్డ్ పిఆర్ఓ నాగరాజ్ పాల్గొన్నారు

# మల్టీ-స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

**ముషీరాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ వైద్య పర్యాటక కేంద్రంగా హైదరాబాద్ నగరం అవతరించడంతో, కీలకమైన వైద్య సేవలు అతి తక్కువ వైద్య ఖర్చుతో అందజేయాలనే సదుద్దేశ్యంతో దేశంలోని ప్రముఖ ఆరోగ్య సంస్థలలో ఒకటైన కేర్ హాస్పిటల్స్ టోలిచౌకి ప్రాంతంలో అంతర్జాతీయ రోగుల కొరకు అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌ను కేర్ హాస్పిటల్స్ గ్రూప్ సీఈఓ జస్‌దీప్ సింగ్ ప్రారంభించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని వైద్యులు ముఖ్యంగా అవయవ మార్పిడి, గైనకాలజీ, న్యూరాలజీ, వాస్క్యులర్, ఎండ్‌వాస్క్యులర్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, న్యూరోసర్జరీ, ఈఎన్టి, కార్డియాలజీ, ఆంకాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవల్లో నైపుణ్యం కలిగి ఉన్నందున, ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, సార్క్ దేశాల నుండి రోగులు ఇక్కడికి వైద్య సేవల కోసం వస్తున్నారన్నారు. అంతర్జాతీయ రోగులకే గాకుండా స్థానిక ప్రజలకు ఈ సెంటర్ కేవలం క్లినిక్ గా మాత్రమే కాకుండా, కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, ప్రసూతి, స్త్రీ వ్యాధులు, ఇంటర్నల్ మెడిసిన్ వంటి ప్రత్యేకతలలో డాక్టర్ కన్సల్టేషన్లతో పాటు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తుందన్నట్లు తెలిపారు. క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా, రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలతో పాటు సాధారణ వైద్య సలహాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, సీఫ్ఓ దీపక్ ఖన్నా, కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సునీత్ అగర్వాల్, పీడియాట్రిక్ సీటీవీఎస్ సర్జరీ విభాగం హెడ్ డా. టపన్




కుమార్ దాస్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. లక్ష్మీ నాథ్, కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కైలేశ్ మిర్చి, ఆర్థోపెడిక్ సర్జన్ డా. శరత్ బాబు, ఆంకాలజీ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ సుధా సిన్హా, సీనియర్ వైద్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## ఏఎంసి డైరెక్టర్ ను సన్మానించిన కురుమ సంఘ నాయకులు

**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకుడు కురవ యాదయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా చేవెళ్ల కురువ సంఘం నాయకులు యాదయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు సదానందం, మండల కురువ సంఘం అధ్యక్షులు కసిరే వెంకటేష్, పెద్దోళ్ల ప్రభాకర్, దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు, మండల ఉపాధ్యక్షులు దండు సత్యం, ఎర్ర మల్లేష్, ప్రధాన కార్యదర్శి తిరుమల కుమార్, కార్యదర్శి ప్రవీణ్, మహేందర్, కోశాధికారి వెంకటేష్, సలహాదారులు ప్రభాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ చిక్కును అభినందించిన మంత్రి కొండ సురేఖ

### బాల్య వివాహాలు అరికట్టేందుకు 500కి పైగా అవగాహన కార్యక్రమాలు



**ముషీరాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :** బాల్య వివాహాలు అరికట్టెందుకు సాధనా సంస్థ ద్వారా సుమారు 500కి పైగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల తోపాటు బాలికలపై అఘాయిత్యాలు, మానవ, పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేస్తున్న కృషిని మంత్రి కొండ సురేఖ అభినందిస్తూ రాహుల్ చిక్కుకు తన మద్దతుగా హామీ ఇచ్చారని సాధన సంస్థ నిర్వాహకుడు రాహుల్ చిక్కు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ విముక్తి భారత్ పేరుతో బాల్య వివాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీలలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే టోల్ ఫ్రీ నెం.1098 లేదా 100 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాహుల్ చిక్కుకు ఇటీవలే నెదర్లాండ్ ప్రభుత్వ డచ్ ఎంబసీ ఆఫ్ అప్రిషియేషన్ నుండి ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**(ప్రజా జ్యోతి అక్టోబర్25/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల బాలయ్య శుక్రవారం మృతి చెందిన విషయాన్ని మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000 సహాయము అందజేశారు, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్,మోహన్ రెడ్డి, తిరుపయ్య,మీసాల మధు,పసుల మల్లేష్,మీసాల మహేష్, నర్సింహ,మీసాల మహేష్,లక్ష్మయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి

### తెలంగాణ అనాథ హక్కుల సంస్థ అధ్యక్షుడు వెంకటయ్య డిమాండ్



**ముషీరాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి పాలమూరు జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో యజమాని వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న అనాథ మైనర్ బాలిక రాజేశ్వరి(16)కి న్యాయం చేయనప్పుడు తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఎంత మంది అధికారులు ఉండి ఏమిలాభమని అంజలీ తెలంగాణ అనాథ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య ప్రశ్నించారు. రెండు రోజులో గద్వాలా జోగులాంబ జిల్లా డీడబ్ల్యూఓ, డీసీపీఓలతో పాటు సీడబ్ల్యూసీ చెల్డ్ వెల్ఫర్ కమిటీ సభ్యులని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. చేతకాకపోతే మినిస్టర్ సీతక్క, సెక్రటరీ, కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మెరకు శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు న్యాయం చేయకుండా అన్యాయం చేయడానికి ఉన్నట్లు ఉన్నారని ఆరోపించారు. ఆలా ఉంటే తక్షణమే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక చోట్ల అనాథలపై, మైనర్ బాలికలపైన అత్యాచారాలు జరుగుతుంటే మంత్రి సీతక్క ఏ ఒక్క రోజు కూడా స్పందించి లేదన్నారు. తాను అనేక సార్లు మిస్టర్ క్వార్టర్స్ లో కలిసి అనేక సార్లు వేడుకొన్నానని వాపోయారు. వారం రోజులో అన్నీ డిమాండ్లని కచ్చితంగా పరిష్కరిస్తానని చెప్పడమే కానీ ఏ ఒక్క పని చేయలేదన్నారు. కనీసం ప్రాణాలు పోతుంటే కూడా స్పందిండం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంత్రి సీతక్క, సెక్రటరీ నిర్లక్ష్యం వల్లే అమాయక బాలికలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇకపై రాష్ట్రంలో అన్ని జిల్లాల ఎస్పీలతో పాటు కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జరిచేసి ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలన్నారు. ప్రస్తుతం జరిగిన సంఘటనపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి తాళం వేస్తామని, న్యాయం చేయకపోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## అర్ధ సంవత్సర ఆర్థిక ఫలితాలు ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ బరోడా

**ముషీరాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :** దేశంలో అతి పెద్దదైన బ్యాంక్ ఆఫ్ బరోడా 30 సెప్టెంబర్-24 అర్ధ సంవత్సరానికి గాను మెరుగైన ఆర్థిక ఫలితాలను సాధించిందని బ్యాంక్ చీఫ్ ఫైనాన్సర్ ఆఫీసర్ మనోజ్ చయాని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హిమాయత్ నగర్ లో బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఫలితాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ క్వార్టర్ ఫలితాల్లో 23.2 శాతం నిగర లాభం సాధించి 1,162 కోట్లకు చేరిందని తెలిపారు. నికర వడ్డీ ఆదాయం 3.10 శాతం పెరిగిందని వివరించారు. నిర్వహణ ఆదాయం 12 శాతం పెరిగి 16,800 కోట్లకు చేరుకోగా నిర్వహణ లాభం 18.2 శాతం పెరిగి 947 కోట్లకు చేరుకుందనితెలిపారు. బ్యాంక్ ఆర్థిక వృద్ధిని సాధించడం ఆనందకరం అన్నారు. భారత దేశంలో 8343 బ్రాంచ్ లతో 10,360 ఏటీఎం సెంటర్లతో బ్యాంక్ ఆఫ్ బరోడా విరాజిల్లుతుందన్నారు. 17 విదేశాల్లో 84 బ్రాంచ్ లు కలిగి ఉందన్నారు.

## ఎస్ఎఫ్ఏ హ్యాండ్‌బాల్ విజేతలు జనప్రియ హైస్కూల్, ఆర్మీ పబ్లిక్ స్కూల్



**ముషీరాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :** ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్-24 ఎడిషన్ లో 11వ రోజు ఉత్కంఠభరితంగా కొనసాగింది. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన బాలుర అండర్-10 హ్యాండ్‌బాల్ ఫైనల్లో విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్‌పై విజయం సాధించి జనప్రియ హైస్కూల్ ట్రోఫీ కైవసం చేసుకుంది. బోల్లారం ఆర్మీ పబ్లిక్ స్కూల్ జట్టు బాలికల అండర్-14 వాలీబాల్ ఫైనల్‌లో విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్‌ను ఓడించిస్వర్ణం గెలిచింది. ది క్రీక్ ప్లానెట్ స్కూల్ విద్యార్థులు స్విమ్మింగ్ లో అద్భుతమైన ప్రదర్శనను చూపెట్టారు. హర్షిత వర్మ భూపతిరాజు, తేజ రామ్ సామినేని వరుసగా అండర్-16 బాలికల, బాలుర 100 మీటర్ల బటర్‌ఫ్లై స్ట్రోక్‌లో విజేతలుగా నిలిచారు. బాస్కెట్‌బాల్ లో బాలికల అండర్-14, ఫుట్‌బాల్ లో బాలికల అండర్-10, హ్యాండ్‌బాల్ లో బాలుర అండర్-16, అండర్-18 సెమీఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగి తుది దశకు చేరుకున్నాయి. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో అండర్-17 బాలికల కబడ్డీ పోటీ సెమీఫైనల్‌కు చేరుకుంది. ప్రస్తుతం నిజాంపేటకు చెందిన విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్ తమ పతక పరంపర కొసాగిస్తూ అగ్రస్థానాన్ని నిలుపుకుంది. ఈ ఏడాది హైదరాబాద్ ఎడిషన్ ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్స్‌లో 920 పాఠశాలల నుంచి 23,000 మంది క్రీడాకారులు 22 క్రీడలలో పోటీపడుతున్నారు. ఈ నెల 28 వరకు పోటీలు కొనసాగుతాయి.

# చౌదర్పల్లిలో ఆత్మహత్య యత్న ఘటనపై విచారణ

**- పంచాయతీ కార్యాలయంలో వివరాల సేకరణ**

**- వివరాలు పంచాయతీ అధికారికి నివేదిస్తాం**

**- డిఎల్పిఓ సాధన**



**యాచారం, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** చౌదర్పల్లిలో ఆత్మహత్య యత్న ఘటన విషయమై గ్రామపంచాయతీని శుక్రవారం డిఎల్పిఓ సాధన సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న ఆస్తి ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదన్న విషయంలో మనస్థాపానికి గురైన ముక్కరి మధుసూదన్ ముదిరాజ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే ఈ విషయమై డిఎల్పిఓ సాధన పంచాయతీ కార్యాలయంలో జ్యోత్స్నను ఆమెపై వస్తున్న ఆరోపణలను అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో పలువురు గ్రామస్తులు పలు ఆరోపణలు చేశారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు కారోబార్ లింగం వీరు ఇరువురు కలిసి గ్రామంలో ఏ పని కోసం వెళ్లిన అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన మరో బాధితుడు గోదాసు రాములు మాట్లాడుతూ తను కూడా ఇంటి పర్మిషన్ కోసం కొంతకాలంగా పంచాయతీ కార్యదర్శి చుట్టూ తిరిగినా అనుమతుల విషయంలో ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిఎల్పిఓ, ఎంపీఓ శ్రీలత సాధన మాట్లాడుతూ..గ్రామస్తుల ఆరోపణలు రికార్డు చేసుకున్నామని గ్రామస్తుల ఆరోహణతో పాటు బాధితుని నుండి కూడా వివరాలు సేకరిస్తామని అన్నారు. ధ్రువీకరణ పత్రం విషయంలో లంచం డిమాండ్ చేశారని ఆరోపణలు మాత్రమే ఉన్నాయని అన్నారు. సేకరించిన పూర్తి వివరాలను జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పిస్తామని స్పష్టం చేశారు. కార్యదర్శిని తాత్కాలికంగా విదుల నుంచి తొలగించి గున్గల్ పంచాయతీ కార్యదర్శి శోభకు బాధ్యతలు అప్పగించారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్:**

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా:**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో గత 6ఏళ్ల నుండి విడుదల కానీ బకాయిలు ఉన్న 8,243 కోట్లు రూపాయల పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని ఈరోజు SFI రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇబ్రహీం పట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ ధర్నాకి విద్యార్థులు స్వచ్చందంగా తరలివచ్చారు. రాష్ట్రంలో ప్రజాపాలన తెచ్చామని, చేస్తున్నమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత 6 యేండ్లు బకాయిలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయలేదు, కాంగ్రెస్ నాడు ఫీజులు కోసం అసెంబ్లీలో ధర్నా చేసిందని,నేడు అదే కాంగ్రెస్ ఫీజులు విడుదల చేయమంటే పోలీసులతో అణిచివేత చర్యలకి దిగుతుంది అన్నారు. రాష్ట్రంలో తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకుని ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ , రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ , శ్రీకాంత్, లక్ష్మణ్ ,రాకేష్ శివ ,సందీప్,.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలి

**- మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి**

**- శామీర్ పేట్ పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల తనిఖీ**

**- స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి**









**శామీర్ పేట్, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి)** ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆయన పలు రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసాలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24ఐ7 గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు.

నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులలో శామీర్ పేట్ పోలీసులు చేసిన ఇన్వెస్టిగేషన్ విధానం, బాధితులకు త్వరగా న్యాయం చేసిన విధానమును స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు సిబ్బందిని అభినందించి రివార్డ్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో పేట్ బషీర్ బాగ్ ఏసీపీ శ్రీరాములు, హౌస్ ఆఫీసర్ శ్రీనాథ్, ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహబూబ్ సుభాని ఉరుసు మహోత్సవం

**సంగారెడ్డి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి)** రాయికోడ్ మండల కేంద్రంలోని మహబూబ్ సుబ్హాని దర్గా ఉరుసు మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మత పెద్దలు గంధంతో ఊరేగింపుగా బయలుదేరి మహబూబ్ సుభాని దర్గా నిషాని వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజించారు. గంధం తీసుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మైనార్టీ కమిటీ సభ్యులు సదర్: మక్సుద్, నయాబ్ సదర్: ఫసియోద్దీన్, ఆరిఫ్, జావిద్, గరీబ్, అజీముద్దిన్, షాకీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా నేడు అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**శామీర్ పేట్ , అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)**



రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడికి గాయాలైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి యాక్టివా టీ ఎస్ 10ఇ ఎక్స్ 7515 వాహనం పైన షేక్ సక్లిన్ (22), అతని మిత్రుడు మహమ్మద్ ఫర్హాన్ లు కలిసి కరీంనగర్ కారా?నా గడ్డ నుంచి మేదీపట్నం కి బయలుదేరారు. మార్గమధ్యంలోని శామీర్ పేట రాజీవ్ రహదారిపై షేక్ సక్లిన్ అతివేగంగా వాహనం నడుపుతూ ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేస్తూ బండి అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టి బస్సు వెనకవైపు టైర్ కింద పడి తలకి బలమైన గాయాలు అయ్యాయి. దీంతో షేక్ సక్లిన్ అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం వెనక కూర్చున్న ఫర్హాన్ కి గాయాలయ్యాయి. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ ను పరామర్శ మాజీ నారాయణఖేడ్. మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**కల్హేర్ 25 అక్టోబర్ ప్రజా జ్యోతి.**

. సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం దేవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భూపాల్ కు రోడ్డు ప్రమాదం లో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి. ప్రమాద బాధితుని ఇంటికి సందర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలతో ఆరోగ్యం మెరుగు పరచుకోవాలని పరామర్శించారు. మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల బి అర్ ఎస్ అధ్యక్షులు రాంసింగ్, దిలీప్ కుమార్ పరామర్శించిన వారి ఉన్నారు .

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి...

**(ప్రజా జ్యోతి అక్టోబర్25/ తలకొండపల్లి)**



తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన. మీసాల బాలయ్య మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేస్తూ వాళ్ల కుమారుని ఓదార్చి 3000 రూపాయల అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలపై నిఘా







**- షాద్ నగర్ ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి షాద్ నగర్ పోలీసుల తనిఖీలు**
**- నిషేధిత వస్తువులపై ప్రత్యేక సోదాలు**
**-ఏసీపీ రంగస్వామి అధ్వర్యంలో ఫరూక్ నగర్ ప్రాంతంలో ముమ్మర తనిఖీలు**
**- ప్రార్ధనా మందిరాలు, వాహనాలు, గుట్కా, బెల్టు షాపుల తనిఖీలు**

**నందిగామ, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):**

షాద్ నగర్ పట్టణంలో శాంతిభద్రతల ను కాపాడేందుకు ముందస్తు చర్యగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి శంషాబాద్ డిసిపి రాజేష్ ల ఆదేశాలతో నాకాబంది షాద్ నగర్ ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలోని ఫరూఖ్ నగర్, రైతు కాలనీ ప్రాంతాలలో షాద్ నగర్ ఏసీపీ ఎన్.సి. హెచ్ రంగస్వామి, పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, షాద్ నగర్ రూరల్ సిఐ, తదితర మండలాల సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో కలిసి మొత్తం 60 మంది పోలీసు సిబ్బంది 6 బృందాలుగా విడిపోయి ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు భారీ ఎత్తున నాకాబంధీ నిర్వహించారు. ప్రార్ధనా మందిరాలు, వాహనాలు, గుట్కా, బెల్టు షాపుల తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు డ్రైవింగ్ లెసెన్సు, ఆర్.సి. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. వాహనాల రాకపోకలు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీసులు పరిశీలించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర సీఐలు నాకాబంధీలో పాల్గొన్నారు. మొత్తం ఈ ఆపరేషన్లో ఏసీపీ ఆధ్వర్యంలో ఐదు మంది సీఐలు. 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్ ఆదేశాలతో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిషేధిత మత్తు పదార్ధాలు, గుట్కా, అనుమతి లేకుండా మద్యం విక్రయించడం, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, ప్రార్ధనా స్థలాల వద్ద పరిశీలన చేసినట్లు ఏసీపీ రంగస్వామి మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**

గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలో ప్రజల బాగోగులు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ లు చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ విభాగాలు చేరాయని అన్నారు. గత ప్రభుత్వంలో వేలకోట్ల నిధులతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. అంతే కాకుండా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలనతో ప్రజలు ఇప్పటికే విసిగెత్తిపోయారని తెలిపారు. ఎప్పుడు ఎక్కడ ఎటాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ రాజేష్ , సాయిబాబు , నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి బాధితులకు అండగా బిజెపి చేపట్టిన మహా ధర్నాలో రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):**
పేదల ఇండ్ల కూల్చివేతలను అడ్డుకుంటాం ప్రజల ఆస్తులను పరిరక్షిస్తాం..రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రథసారథులు కేంద్రమంత్రి, గంగాపురం కిషన్ రెడ్డి మూసి బాధితులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుంది అని తెలుపుతూ, ధర్నాచౌక్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి డివిజన్ల వారీగా పెద్ద ఎత్తున బయలుదేరుతూ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మల్చడానికి ఎన్నెన్నో నాటకాలు ఆడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉండి హైడ్రా పేరుతో హైడ్రామాలు చేస్తూ పేదల ఇండ్లను కూలుస్తూ వారు కన్న కలలను కాల రాస్తున్నారని ఈ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వం కాదని- పెద్దోల్ల ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కనుసైగల్లో పనిచేసే ప్రభుత్వాన్ని మండిపడుతూ పేదవారి కోసం భారతీయ జనతా పార్టీ తరఫున కొట్లాడడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలుపుతూ రేపు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విషయంలో చుక్కలు చూపిస్తుందని రవి కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, ఎల్లేష్,రాధాకృష్ణ యాదవ్, రమేష్, వసంత్ యాదవ్ ,మహేష్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్,నరసింహ చారి,నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కుర్మయ్య, సురేష్ , రాజు, ఆంజనేయులు యాదవ్, రమణయ్య, అజిత్, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**



శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అర్ధరాత్రి పర్యవేక్షించారు. వివేకానంద నగర్ కాలనీలో మెయిన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న డివైడర్, ఆర్ సీసీ గ్రిల్స్ తో నిర్మిస్తున్న డివైడర్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అర్ధరాత్రి జరుగుతున్న ఆర్ సిసి రోడ్డు పనులను అకస్మాత్తుగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అర్ధరాత్రి జరుగుతున్న గ్రిల్స్ నిర్మాణ పనులలో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సుమారు రెండు గంటలు రోడ్డుపైనే పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి ప్రజా అవసరాల కొరకు పనిచేసే ఎమ్మెల్యేకి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. ప్రసాద్, మాధవ్ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సలాం భాయ్ జన్మదిన ఘనంగా నిర్వహించిన ఫాదర్స్ టీం సభ్యులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):**
ఇండియన్ క్రికెట్ ఆటగాడు తిలక్ వర్మ కోచ్ సలాం బాయ్ జన్మదిన సందర్భంగా ఫాదర్స్ టీం సభ్యులు కేక్ కట్ చేసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ లాంటి ఆటగాడిని మన దేశ క్రికెట్ టీంకు అందించడం చాలా సంతోషకరంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మరికొందరిని మన ఇండియా టీంకు వెళ్లే విధంగా ప్రోత్సహించి మన హైదరాబాద్ కు పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫాదర్స్ టీం సభ్యులు, బి మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, టింకు పటేల్, నాని, వెంకటేష్, రాజు, కోచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

**- చేవెళ్ల మండల విద్యాధికారి పురన్ దాస్**

**- దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులకు నూతన వస్త్రాల వితరణ**





**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
పాఠశాల విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమని చేవెళ్ల మండల విద్యాధికారి పురన్ దాస్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని యెన్కేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ కమల వారి కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా నూతన వస్త్రాల వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పురన్ దాస్ పాల్గొని విద్యార్థులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి పురన్ దాస్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతైనా అవసరం ఉందన్నారు. తనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయాలని ఆలోచన దానగుణం కలిగిన వాళ్ళలో కమల టీచర్ ఒకరని అన్నారు. విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడి ఉపాధ్యాయురాలు కమలను స్ఫూర్తిగా తీసుకొని నలుగురికి సహాయ పడాలని అన్నారు. అనంతరం కమల దంపతులను శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండి మునీర్ పాషా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు వెంకటయ్య అశ్విని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తా...

**ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉన్న ఆలయాలకు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ మేరు కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్, సౌందర్య, వాలి నాగేశ్వరరావు, మహేష్, నాగేష్, మధూమ్, కృష్ణ, గోపిచారి, రాజు, బాలు, శ్రీను, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం







**- కళాశాల ప్రిన్సిపాల్ డా.కే. జ్యోత్స్న ప్రభ ఆధ్వర్యంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

**- రక్తదాన శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల. శ్రీనివాస్ ను అభినందించిన ప్రిన్సిపాల్**

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)**

అత్యవసర పరిస్థితుల్లో రక్తం లభించక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని, శరీరంలో అనేక రకాల వ్యాధులను నివారించడానికి రోగనిరోధక శక్తి అవసరమని,తరచుగా రక్తదానం చేయడం వలన రోగనిరోధక శక్తి వ్యవస్థను పునరుద్ధరించుకోవచ్చునని, రక్తదాన శిబిరం ఏర్పాటు కోసం తనను సంప్రదించి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల. శ్రీనివాస చారి కృషి అభినందనీయమని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జ్యోత్స్న అన్నారు.శుక్రవారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) యూనిట్ 1,2 లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. జ్యోత్స్నప్రభ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. రక్తదాన శిబిరంలో 40 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వీరికి లయన్స్ క్లబ్ సంస్థ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు అందజేశారు. ప్రస్తుతం రక్తదానం చేసిన విద్యార్థులకు భవిష్యత్తులో అత్యవసరంగా రక్తం అవసరమైతే తమకు సమాచారం అందిస్తే కావలసిన గ్రూప్ రక్తం అందిస్తామని తెలిపారు. కళాశాల విద్యార్థినిలకు విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జననీ ల్యాబ్ నిర్వాహకులు శ్రీకాంత్ చారి తమ సేవలను విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ వి డి జి వన్ గవర్నర్ డాక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన శరీరానికి ఎన్నో లాభాలు సమకూరుస్తాయని,మూడు నెలల విరామం ఇస్తూ ఎన్నిసార్లైనా రక్తదానం చేయడానికి వీలుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు ధర్మపురి, అధ్యాపకులు డా.ఇందిరా, డా.శ్రీపతి నాయుడు,డా. సుబ్రహ్మణ్యం,డా.అపర్ణ చతుర్వేది, డా.వెంకటేశ్వర్లు, ఎన్.బాల,డాక్టర్ వి.నాగరాజు, డా.జి.శశిధర్, రమాదేవి, మల్లేశం, సత్యనారాయణ, విద్యాసాగర్, శేఖర్, యాదగిరి, గీతా నాయక్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.ఈ.యాదగిరి రెడ్డి,డా. ఎస్.శారదా దేవి,లైబ్రేరియన్ డా.ఏ.దుర్గాప్రసాద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జీ. సారంగపాణి, మహేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి,సురేందర్, లింగయ్య, విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఎండి సుశాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**



శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అర్ధరాత్రి పర్యవేక్షించారు. వివేకానంద నగర్ కాలనీలో మెయిన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న డివైడర్, ఆర్ సీసీ గ్రిల్స్ తో నిర్మిస్తున్న డివైడర్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అర్ధరాత్రి జరుగుతున్న ఆర్ సిసి రోడ్డు పనులను అకస్మాత్తుగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అర్ధరాత్రి జరుగుతున్న గ్రిల్స్ నిర్మాణ పనులలో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సుమారు రెండు గంటలు రోడ్డుపైనే పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి ప్రజా అవసరాల కొరకు పనిచేసే ఎమ్మెల్యేకి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. ప్రసాద్, మాధవ్ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## చేవెళ్లలో ప్రారంభమైన పశుగణన

**- పెంపకం దారులు సర్వే సిబ్బందికి సహకరించాలి**

**- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్**

**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల గ్రామంలో 21 వ పశు గణనను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ సహాయ సంచాలకులు డాక్టర్ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కురువ వాడలో పశుగణాన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కోళ్లు, పక్షులు సహా 16 రకాల పెంపుడు జంతువుల సమాచారం సేకరించడం జరుగుతుందని చెప్పారు. పశు గణన కార్యక్రమాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి భారతదేశ మొత్తం పశు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ పశు గణన వలన దేశంలో ఎన్ని ఆవులు గేదెలు ఎద్దులు గొర్రెలు మేకలు పందులు నాటు కోళ్లు మరియు ఇతర జంతువులు ఉన్నాయో తెలుస్తుందన్నారు. ఐదు సంవత్సరాలకు జరిగే జాతీయ పశుగణనకు పెంపకం దారులు సర్వే సిబ్బందికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ రెడ్డి పశు వైద్యాధికారి ఆలూరు, మోహన్ రెడ్డి లైవ్ స్టాక్ సెన్సెస్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ వసుంధర ఆస్పత్రి వద్దగల నాలను విస్తరింప చేయాలి...

**మూసాపేట్ సర్కిల్ కమిషనర్కు వినతి పత్రం అందించిన జిట్టా సునీల్ కుమార్..**



**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియో జకవర్గం పరిధిలో గల మూసాపేట్ సర్కిల్ ప్రగతి నగర్ వసుంధర ఆసుపత్రి వెళ్లే దారిలో నాలా విస్తరింప చేయక పోవడం వలన ప్రతినిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదుర వుతున్నాయని శుక్రవారంజిహెచ్ఎంసి మూసాపేట్ సర్కిల్ కమిషనర్ రమేష్ ని కూకట్ పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇన్చార్జి జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మర్యాదగా పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ఉదయం సాయంకాల వేళలో పాదాచార్యులు ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలను విస్తరింపజేసి ట్రాఫిక్ సమస్య నుండి ప్రజలను కాపాడాలని తెలిపారు. మూసాపేట్ సర్కిల్ కమిషనర్ రమేష్ సానుకూలంగా స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగదున నాలా పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తా...

**ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉన్న ఆలయాలకు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు.ఈ మేరు కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్, సౌందర్య, వాలి నాగేశ్వరరావు, మహేష్, నాగేష్, మధూమ్, కృష్ణ, గోపిచారి, రాజు, బాలు, శ్రీను, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి ...

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్, మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీఐఐసి చైర్ పర్సన్ ను కలిసిన భీమ్ భరత్







**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డిని శుక్రవారం చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం చైర్ పర్సన్ ను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి షాబాద్ రామ్ రెడ్డి, మాచన్పల్లి గ్రామం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం ఐదు కోట్లు వృధా







- లింగంపల్లి రైల్వే బ్రిడ్జ్ నీరు ఎక్కడ మళ్లించాలో తెలియని వైనం
- లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద నీరు ఆగుతుందని పక్కకు మళ్లించేనట్టే మళ్లించి అదే నాలా లోకే పంపుతున్న తీరు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు ఆగటం రాకపోకలకు అంతరాయం కలగటం జరుగుతుంది, ఎన్నో సార్లు కంప్లైంట్స్ ఇచ్చి, సందర్శనల అనంతరం నిధులు మంజూరు చేసి గత 2,3 రోజుల నుండి పనులు ప్రారంభించారు, ఎలా మళ్లించబోతున్నారోనని స్థానిక కాలనీల నాయకులు,ప్రజలు తెలుసుకోగా వారికి షాక్ అయ్యి సమాధానం దొరికింది, స్థానిక కాలనీల వాసులు, నాయకులు రవికుమార్ యాదవ్ కి సమస్య వివరించగా శుక్రవారం లింగంపల్లి రైల్వే బ్రిడ్జి నాలా పనులను లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, స్థానిక కాలనీల వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలిగాని ఇక్కడ నీళ్లు నిలవకుండా వేరే దగ్గర సమస్య సృష్టిస్థాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు, ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనులు ఎలా చేపడతారని , సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు, వెంకట్ రెడ్డి కాలనీలో పలు సమస్యలు ఉన్న పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు సమస్య లేని చోట సమస్య సృష్టిస్తూ కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరి విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. మేము 40 సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటున్నాం అప్పుడు లేని సమస్యలు మాకు ఇప్పుడు అధికారులు సృష్టిస్తున్నారు. రోగం ఒకటైతే మందు ఒకటి ఇస్తున్న చందనంగా ఉంది అధికారుల తీరు. మేము అంతా రిటైర్డ్ అధికారులము ఉన్నాము. మీరు ఇక్కడ ఈ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తే ఆ వాసనకు మేము తట్టుకోలేము 70,80 ఏళ్ల వృద్ధులము ఉన్నాము. చిన్నపిల్లలు ఉన్నారు. మాకు ఏమన్నా అయితే ప్రభుత్వం భరిస్తుందా,? అధికారులు భరిస్తారా? కాంట్రాక్టర్ భరిస్తారా? అని ఇక్కడి కాలనీవాసులు అంటున్నారు. ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కూడా చర్చించి జోనల్ కమిషనర్ ని కలిసి స్థానిక కాలనీవాసుల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని పనులు చేపట్టేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, సిహెచ్ కృష్ణ సోమయ్య యాదవ్, శ్రీను, నరసింహ యాదవ్, కిషోర్, విజయ్, స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది




- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- మహేందర్ రెడ్డి హాస్పటల్ లో ఎంబిబిఎస్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం



**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. వైద్యులు దేవునితో సమానమని ప్రపంచానికి వైద్య విద్యను అందించిన ఘనత ప్రాచీన భారతదేశనిదేనని అన్నారు. విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని గొప్ప వైద్యులుగా ఎదిగి తల్లిదండ్రుల కళలను సహకారం చేయాలన్నారు. పేదలకు బాధ్యతగా వైద్యాన్ని నిస్వార్థంగా అందించాలన్నారు. వైద్య విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వరద రెడ్డి, ప్రిన్సిపల్ జోయారాణి, డీన్ సత్యనారాయణ రావు, మెడికల్ సూపర్డెంట్ రామకృష్ణారెడ్డి డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి హైడ్రా బాధిత ప్రజలకు అండగా బిజెపి మహాధర్నా





**- మహాధర్నాలో పాల్గొన్న చేవెళ్ల బిజెపి నాయకులు**

**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
మూసి పునరుద్ధరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మూసి హైడ్రా బాదితులకు అండగా శుక్రవారం బిజెపి మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొన్నారు. మూసి పరిహారక ప్రాంతంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి తరువాత మూసి సుందరికరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్న కార్యక్రమంలో ప్రభుత్వానికి నిరసన తెలిపేందుకు చేవెళ్ల బిజెపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు మాల్గరి వైభవ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, జయసింహ, శ్రీతం, ఆనంద్ త్రినేత్ర, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# మాలల ఆత్మగౌరవ సభకు తరలి రావాలి

**- సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్**
**- చేవెళ్ల ఊరెళ్ళ గ్రామాలలో మాలల ఆత్మగౌరవ సభ కరపత్రం విడుదల**

**చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి):**
నాగర్ కర్నూల్ లో అక్టోబర్ 27 న జరిగే మాలల ఆత్మగౌరవ సభకు మాలలు తరలి రావాలని సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రం ఊరెళ్ళ గ్రామంలో మాలల ఆత్మగౌరవ సభ కరపత్రాలను అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామస్తులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏబిసిడి వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ జరిగే మాలల ఆత్మగౌరవ సభకు మాలలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మచన్ పల్లి రామస్వామి, విజయ్, మల్లెపల్లి శ్రీనివాస్, మాచన్పల్లి రామచంద్రయ్య, మురలీధర్, శ్రీకాంత్, వంశీ, మహేష్, రాజు, జగన్, శ్రీనివాస్, సన్నీ, నర్సింలు, శేఖర్,మద్దెల జంగయ్య, బద్రి, తలారి కృష్ణ, కరుణాకర్, బ్యాగారి శ్రీనివాస్, అజయ్, నరేష్, సురేష్, శ్రీనివాస్, రవి, తలారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మూసీ బాధితులకు బిజెపి అండగా ఉంటుంది

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
ఈ బాధితులకు బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రివర్యులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద బీజేపీ చేపట్టిన మహాధర్నాలో పాల్గొన్న కేంద్ర హొమ్ సహాయ మంత్రివర్యులు ఎంపీ బండి సంజయ్ , మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , ఇతర బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో వెంకటేశ్వర్లు

**సిర్గాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా**



సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ ఎంపిపిఎస్ పాఠశాలను శుక్రవారం నాడు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం, వంటతీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠ శాలలో చదువుతున్న తీరును పరిశీలించారు. అనంతరం డిఈవో ప్రధానోపాధ్యాయులు బన్సీలాల్ తో మాట్లాడుతూ...పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని ఇంకా పెంచాలని, విద్య బోధనను మెరుగు పరుచాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి**





**కంగ్టి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)**
మండల పరిధిలో ని ప్రజలు ఐకేపీ అధ్యర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేసుకువాలని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం కంగ్టి మండల పరిధిలోని జంగి కే గ్రామంలో ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అన్ని విధాలుగా రైతన్నలు లబ్ధి పొందే విధంగా శ్రేయస్సు కోరే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పరిపాలనలో జరుగుతుందని అన్నారు. రైతులకు తూకం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పై అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతంలో క్వింటాలుకు ఐదు నుంచి ఆరు కిలోలు కడతాను తీసేవారు కానీ ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వ లో క్వింటాలకు కేవలం సంచి తో సహా కిలో కడతా మాత్రమే తీయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిపి అధికారి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు మనోహర్ ,బాలప్ప, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి ,భాగరెడ్డి, వెంకటరావు పాటిల్, సునీల్ పాటిల్ ,ఖాజా సాహెబ్, ఆశన్న, మష్నప్ప, తుకారాం, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనికి డబ్బులడిగితే యువకులపై దాడి

**- బోడుప్పల్ లో బంగారం షాపు యజమాని ఘాతుకం**
**- మేడిపల్లి పీఎస్ పరిధిలో ఘటన**



**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :**
మానవత్వం మంట కలిసింది తోటి మునుషలనే విచక్షణ కోల్పోయి మృగాల ప్రవర్తించి ఇద్దరు యువకులపై ఎనిమిది మూకుమ్మడిగా దాడి చేసిన ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం నాడు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి ప్రధాన మార్గంలో ఉన్న మంగల్ గణేష్ జ్యువెల్లరి షాపు పై అంతస్తులో నివాసం ఉంటూ అదే బిల్డింగ్ లో వాచ్ మేన్ గా పనిచేసే బీస్తా పీరం(16) పారోజ్ (14) లను జ్యువెల్లరి షాపు నిర్వహకులైన ముఖేష్ సింగ్ చౌదరి, అర్జున్ సింగ్ చౌదరి, మనీష్,గజేందర్,చెన్నారాం,రాకేష్, రాజేష్,రామేష్ లు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి గాయపడిన ఇద్దరు యువకులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



## అంగన్వాడి కేంద్రాలో ఇ.సి.సి.ఈ డేలు నిర్వహించాలి



**సిర్గాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అజీమ్ ప్రేమ్జీ సభ్యులు మణికుమార్ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్వాడీ పిల్లల బరువులను, ఎత్తులను కొలతలను, చూసి పిల్లలకు పౌష్టిక ఆహారం సక్రమంగా అందెలాగ చూడాలన్నారు. ఫుడ్ స్టాకుల రికార్డులను తనిఖీ చేశారు.అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ వారు వర్కు షాపులల్లో నేర్చిన విషయాలు పిల్లలతో సక్రమంగా నిర్వహించాలన్నారు. కడ్పల్ అంగన్వాడీ టీచర్లు ఉద్దేశించి మాట్లాడుతూ... ఫ్రీస్కూల్ కృత్యములు ప్రతి రోజు నిర్వహిస్తు పిల్లలు నేర్చుకునేలాగ అవకాశాలు ఇవ్వలని తెలియ జేశారు. ప్రతి అంగన్వాడిలో “పువ్వుల రోజు” అద్భుతంగా చేస్తున్నారని కొనియాడారు. ఇదే విధంగా ఇసిసిఈడీలు అన్ని అంగన్వాడీలల్లో నిర్వహించాలన్నారు. మరియు తల్లిదండ్రుల ముందు పిల్లలు ఈ నెలలో నేర్చుకున్న ఆట, పాటలను ప్రదర్శింపజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి.శ్రీలత, ఎం.అనిత, ఎం.సులోచన, సిహెచ్.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## 29 న వరిగుంతం రైస్ మిల్ వేలం

**తహసిల్దార్ గఫర్ మియా**



**కొల్చారం ( ప్రజాజ్యోతి)** కొల్చారం మండల వరిగుంతం గ్రామ పరిధిలోని శ్రీదర్ గుప్త రైస్ మిల్ నిర్మాణంలో ఉన్నది వ్యవసాయేతర భూముల గార్డెన్ యజమాని అయిన 57.17.73.760/- ( యాభై ఏడు కోట్ల పదిహేడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల అరవై) రెవిన్యూ బకాయిలు చెల్లించ వలసి యున్నందున అట్టి రైస్ మిల్ మరియు భూములను తేది 29.10.2024 మంగళవారం రోజున (ఉన్నది ఉన్నటుగానే) ఈ క్రింద చూపిన స్థలము సమయములో బహిరంగ వేలం ద్వార విక్రయించ బడుతుంది.మరియు ఇట్టి భూమి/రైస్ మిల్ అత్యధిక బిడ్ నమోదు చేసినవారికి చెందుతుంది.స్థలం: తహసిల్దార్ కార్యాలయం, కుల్చారం ఉదయం11.00. వేలంలో పాల్గొనే ప్రతి వ్యక్తి రూ. 10,00,000=00(పది లక్షల రూపాయల) (ఒక్క స్థిరస్తికి గాను) చొప్పున మొత్తాని మండల్ రెవెన్యూ ఆఫీసర్ కుల్చారం పేరుపై డీడీ ద్వారా లేదా ఆర్టీ జీ ఎస్ ద్వారా బ్యాంక్ ఖాతా నంబర్ 62004229242 %ఙటం౩% కోడ్ నంబర్ %ాదీ×దీూా%20508 బ్రాంచ్ రంగంపేట్ యందు జమ చేయాలనీ తహసీల్దార్ గఫార్ మియా తెలిపారు.

## మండల స్పెషల్ ఆఫీసర్కు కడ్పల్ రైతుల సన్మానం



**సిర్గాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరధిలోని కడ్పల్ గ్రామానికి మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రైతులు స్పెషల్ ఆఫీసర్ కు శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలపై ఆయన చర్చించారు.

# మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం తగదు



**-ట్యాంకుల వద్ద మంచినీటి సహాయకులు అప్రమత్తంగా ఉండాలి**

**-మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ (ఇన్ ఫ్రా) ఈఈ షేక్ ఫాషా**

**అందోలు, అక్టోబరు25 ( ప్రజాజ్యోతి):** గ్రామాలలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా అందే మంచినీటి సరఫరాలో మంచినీటి సహాయకులు నిర్లక్ష్యం వహించకూడదని మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ (ఇన్ ఫ్రా) ఈఈ షేక్ ఫాషా అన్నారు. ఈ సందర్భంగా జోగిపేట సబ్ డివిజన్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రామాల మంచినీటి సహాయకులకు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయ న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు అందించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, సహాయకులకు గుర్తింపు కూడా వస్తుందని తెలిపారు. గ్రామాలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలన్నారు. మంచినీటి ట్యాంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. నాలుగు రోజులపాటు వివిధ పనులపై శిక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ జోగిపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈ ఎం శేషగిరిరావు, జోగిపేట ఏఈ లక్ష్మీపార్వతి, ఏఈ లక్ష్మీ ప్రసాద్, గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా పాఠశాలల్లో గ్రంథాలయాలు






**జహీరాబాద్, అక్టోబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రూం టు రీడ్ సంస్థ సహకారంతో 30 పాఠశాలలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో జహీరాబాద్ పట్టణంలో గల ఎంఆర్ హేచ్ఎస్ పాఠశాలలో వారు వెల్లడించిన వివరాల ప్రకారం...ఒక్కో పాఠశాలకి 777 పుస్తకాలను అందజేస్తూ గ్రంధాలయాలు ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగిందని తెలుపుతూ, ఈ గ్రంధాలయాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, కోహీర్ మండలాల పాఠశాలలకు సంబంధించి 30 పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా 1వ తరగతి బోధనాభ్యాసం గురించి, లైబ్రరీ కార్యక్రమాలను గురించి ప్రధానోపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందని, 1వ తరగతికి పాఠ్యప్రణాళికను గురించి బోధనా ప్రణాళికను గురించి టీచర్లకు శిక్షణ అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి బసవరాజు, జాఫర్ అలీ, అడాడమిక్ మానిటరింగ్ అఫెసర్ అనురాధ, ప్రోగ్రామ్ అసోసియేట్ శ్రీహర్ష, తేజస్వ, ప్రోగ్రాం నిధులు రవి, విజయశ్రీ, సంధ్య, సి ఆర్ పి లు పాల్గొన్నారు.



## అంగన్వాడీ,పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపిడివో సత్యయ్య

**కంగ్టి, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)** మండలంలోని తుర్కవడగామ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ, సెంటర్ ను,రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వీధి గుండా తిరిగి పరిశుభ్రత ఎలా ఉందో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చాలా అగంగన్వాడీ సెంటర్లో కుళ్ళిన గుడ్లతో పాటు నాణ్యమైన భోజనం అందించడంలేదని తనదృష్టికి వచ్చిందని, అందుకే అన్ని అంగన్వాడి సెంటర్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అలాకాకుండా పిల్లలకు,బాలింతలు నాణ్యమైన పోస్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. గ్రామానికి సరఫరా అయ్యే మిసన్ భగీరథ నీటి ట్యాంక్ ను గ్రామ పారిశుద్ధ కార్మికులతో శుభ్రం చేయించారు. నీటి ట్యాంకును శుభ్రం చేస్తూ నీటిని సరఫరా చేయాలనీ గ్రామ కార్యదర్శి ని సూచించారు. నీటి పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుభాష్ అంగన్వాడీ టీచర్లు, ఆశ, ఆయలు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి






## సీనియర్ సివిల్ జడ్జ్ సబిత

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 25( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నేటి సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జ సబిత పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సబిత చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....దేశం ఎంతో పురోగమిస్తున్నా ఇంకా బాలికలపై వేధింపులు, అక్రమ రవాణా జరగడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన లోపం, పేదరికం తదితర కారణాలతో చదువుకునే వయస్సులో పనులకు పంపడం, 18 ఏళ్లు నిండకుండానే బాల్య వివాహాలు చేయడం లాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు.నియంత్రణకు పోలీసు, మహిళా, శిశు సంక్షేమం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.బాలికలు విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు సాధన చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులు,తమ ఉపాధ్యాయులకు ధైర్యంగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు మధుసూదన్ రావు, శ్యాం ప్రసాద్ రావు, రామచంద్ర ర్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, రాజు, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మరొకరికి ప్రాణ దానం

**నాగర్ కర్నూల్(టౌన్)ప్రజా జ్యోతి-అక్టోబర్ 25:**

రక్తదానం మరొకరికి ప్రాణదానమని జిల్లాఆసుపత్రి వైద్యులు అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కోడేరు మండలం జనంపల్లి గ్రామానికి చెందిన మౌనిక అనే డెలివరీ పేషంట్ కు (%శీ%-)రక్తం అవసరం ఉందని జిల్లా ఆసుపత్రి వైద్యులు ప్రకటించడంతో బిజినపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన నాగరాజు అనే యువకుడు స్పందించి రక్తదానం చేయడంతో యువకుడిని జిల్లా ఆస్పత్రికి వైద్యులు,పలువురు అభినందించారు.

# ఫోన్ లను రికవరీ చేయించి బాధితులు అప్పగించిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్( టౌన్ )ప్రజా జ్యోతి అక్టోబర్ 25:**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఫోన్లో పోగొట్టుకున్న వారి యొక్క ఫోన్ లను రికవరీ చేయించి విలేఖరుల సమావేశం నిర్వహించి 105 ఫోన్ లను సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బాధితులకు అందించారు. పోగొట్టుకున్న వారి ఫోన్లను రికవరీ చేసేందుకు స్పెషల్ టీంను ఏర్పాటు చేసి రికవరీ చేశామని ఈ కార్యక్రమం జిల్లా అడిష్నల్ ఎస్ పి సిహెచ్. రామేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిందని ముఖ్య పాత్ర పోషించిన ఐటీ కోర్ టీం విక్రమ్ టీమ్ సభ్యులను ఎస్ పి అభినందించారు.





# నాటు సార తయారీ చేస్తే కఠిన చర్యలు

### ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి

### 600 కేజీల నల్ల బెల్లం రెండు బైకులు సీజ్ 5 కేసులు నమోదు

**కల్వకుర్తి, అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి) :**

నాటు సార తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసులు సీఐ వెంకట్ రెడ్డి,ఎన్ఫోర్స్మెంట్ సీఐ శారదబృందం, ఆధ్వర్యంలో రూట్ వాచ్ నిర్వహించగా కిష్టం పల్లి తండా నుండి 12 లీటర్ల సార తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. సారా పట్టుబడింది, అదే విధంగా ఊరుకొండ మండల పరిధిలోని ఠాగూర్ తండా, అమ్మ పల్లి తండా, రామ్ రెడ్డి పల్లి గ్రామాలలో జరిగిన దాడులలో 400 లీటర్ల పానకం 10 లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేశామన్నారు. నాటు సారాను ఎవరు తయారు చేసిన కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట సిఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శారద,ఎస్సైలు సృజన్, అరుణ సిబ్బంది ఉన్నారు.



# 30 లక్షల మందు రోడ్డు పాలు

### మందు బాటిల్ లను చూస్తూ ఉండిపోయిన మందు బాబులు

**ప్రజా జ్యోతి అక్టోబర్ 25 జడ్చర్ల :-**

సుమారు 30 లక్షల విలువ గల మద్యాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు బాటిల్లను లారీ తో తొక్కించి మరి మద్యాన్ని నేలపాలు చేశారు ఈ ఘటన శుక్రవారం రోజు జడ్చర్ల జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.గత మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో లారీ కు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే అటు వైపు చూసిన మందు మందు బాబులు ఆశగా వాటి వైపు చూస్తూ తమకు ఇచ్చి ఉంటే తాము తీసుకుపోయి తాగేవాళ్ళం కదా అన్నట్టు చూస్తూ ఉండిపోయారు ఇటీవల ప్రమాదంలో లారీలో ఉన్న మద్యం కాటన్ లు రోడ్డుపై చర్ల చేదుగా పడిపోయాయి ఆ సమయంలో కొందరు మద్యం ప్రియులు కొన్ని బాటిల్లని ఎత్తుకెల్లగా మిగతా వాటిని ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీన పరుచుకున్నారు వాటిని రెండు రోజుల పాటు కాపాడిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని బూరెటిపల్లి సమీపంలో ప్రధాన రహదారిపై మద్యం బాటిలను లారీ తో తొక్కించి సుమారు 30 లక్షల విలువ గల ఓసి మద్యాన్ని రోడ్డుపాలు చేశారు ప్రమాదంలో చర్లచెదులైన మద్యం బాటిల్లు అమ్మడానికి వీల్లేదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము ఈ పని చేసినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.



# అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉందాం

### - జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):** అమరవీరుల కుటుంబ సభ్యులకు అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆద్వర్యంలో వికారాబాద్ పట్టణం లోని అనంతగిరి చెక్ పోస్ట్ పాయింట్ నుండి హరిత రిసోర్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ 3కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ సైకిల్ ర్యాలీ  3కె రన్ లను జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని యువకులు,విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లు అందరూ  దాదాపుగా 450 మంది వరకు పాల్గొనడం జరిగింది మరియు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీలు అనంతగిరి చెక్ పోస్ట్ దగర మొదలై హరితా రిసోర్ట్స్ లో ముగియడం జరిగింది. ర్యాలీ అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ రోజు సైకిల్ ర్యాలీ  3కె రన్ లు నిర్వహించారు. ప్రతి సంవత్సరం దేశ అంతర్గత భద్రత కాపాడుతూ వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుంది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ చనిపోయిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందాం. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారిని గౌరవించుకుందాం అని  ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున అభినందనలు తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీలు యు. రవీందర్ రెడ్డి, పివి  మురళీధర్ , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేశ్ , ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, యువకులు, విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ వాకర్స్ అసోసియేషన్ నుండి తశ్వర్ అలీ, గోవర్ధన్ రెడ్డి, హాఫిజ్ సతీష్, నారాయణ, మాణిక్ ప్రభు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఐక్యమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండుగ:

### గార్మీ గోడపత్రిక విడుదల

**కొడంగల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఐక్యమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండుగ అని మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్  అన్నారు. కోడంగల్ లోని మొక్క మసీదులో మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ గోడపత్రికను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని అన్నారు.ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. జమే మసీదు నుండి మహబూబ్ సుభాని దర్గా వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆసిఫ్, కరీం, అస్రఫీ, మొహమ్మద్ సర్తాజ్ హుస్సేన్, మీర్జా నిసారా ఉల్లా బేక్. షేక్ ఆబిద్. అమీర్ హుస్సేన్. సయ్యద్ ఇసాక్ పాషా. ఎస్ఎస్ కే సలీం. హైమద్ ఖాన్.  అలీ తదితరు పాల్గొన్నారు.

## హలో మాల.. ఛలో నాగర్ కర్నూల్

### మాలల ఆత్మ గౌరవ సభని విజయవంతం చేద్దాం

### మాల మహానాడు , తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ మాల వెంకటేశం



**కొడంగల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ పట్టణంలో మాలల ఆత్మగౌరవం సభ వాల్ పోస్టర్ ను మాల మహానాడు, మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఎం. వెంకటేశం, ఉప్పరపల్లి ఉషనప్ప లా ఆధ్వర్యంలో శుక్రవారం హలో మాల చలో నాగర్ కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్  విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న నాగర్ కర్నూల్ పీవీ రావు సభా ప్రాంగణంలో జరిగే మాలల ఆత్మగౌరవ సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ సభకు ప్రతి ఒక్కరూ పాల్గొని మాలల ఐక్యతను చాటి చెప్పాలన్నారు. మాల సంఘాల నాయకులు, ఉద్యోగులు, మాల బంధువులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు. యువకులు. మహిళలు పాల్గొన్నారు.



## అధైర్య పడకండి అండగా ఉంటా

**యాలాల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి** యాలాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని కలిసి అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసానందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తమరావు, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, అగ్గనూరు బీమప్ప పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో ఘనంగా గ్యార్మి కార్యక్రమం

**పరిగి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గ్యార్మి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ  కొప్పుల మహేష్ రెడ్డి  మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు జాక్ రవికుమార్, తాహెర్ అలీ సీనియర్ నాయకులు బషీర్, హాజీ పటేల్,  నజీర్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు చదువుతోపాటు క్రీడ నైపుణ్యాలని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి అక్టోబర్ 25( ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో జరిగిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో రాణించాలన్నారు క్రీడలు విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వారు తెలిపారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది కలసి ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,ప్రిన్సిపల్ నాగమణి, పీడీ సింధు, కౌన్సిలర్ రవీందర్, బాలునాయక్,సురేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు విద్యార్థినిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోడంగల్ టు వికారాబాద్  బస్సు ప్రారంభం

**కొడంగల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్::** వికారాబాద్ ఆర్టీసీ డిపో బస్సు సర్వీసును వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం నుండి గొట్టిముక్కుల, మోమిన్ కలాన్, మదనపల్లి, మదనపల్లి తండా, బురన్ పూర్,బోంరాస్ పేట్, తుంకిమెట్ల మీదుగా కోడంగల్ వరకు ప్రత్యేక బస్సును శుక్రవారం గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, బోంరాస్ పేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జయకృష్ణ, నర్సిములు నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున్, రాంరెడ్డి లతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి  మాట్లాడుతూ కోడంగల్ నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు,  ప్రతిరోజు రెండు ట్రిప్పులు తిప్పడం జరుగుతుందని తెలిపారు. కోడంగల్ నుండి జిల్లా కేంద్రానికి నేరుగా బస్సు సదుపాయం లేక పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు,  బస్సు సదుపాయం కల్పించడంతో కోడంగల్, బోంరాస్ పేట్ మండలాల ప్రయాణికుల ఇక్కట్లు తీరనున్నాయన్నారు, గొట్టిముక్కుల, మోమిన్ కలాన్, మదనపల్లి, మదనపల్లి తండా, బురాన్ పూర్, బోంరాస్ పేట్ , కొడంగల్ చుట్టూ గ్రామాల ప్రజలు బస్సు ప్రారంభంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## అనుమానంతో భార్యను హత్యచేసిన భర్త

**-నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**తాండూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి:-** పాత తాండూర్ రైల్వే గేటు దగ్గర నివాసం ఉండే బైండ్ల సుజాత అనే మహిళాను అనుమానంతో ఆమె భర్త శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం భార్యపై అనుమానంతో భర్త శ్రీకాంత్ మృతురాలు అయినా సుజాతను కర్రతో తల, కాళ్ళు ఇతర శరీర భాగాల పైన విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్ర రక్త స్రావంతో గురువారం రాత్రి 9 గంటల సమయంలో అపస్మారక స్థితిలో పడి ఉండగా విషయం తెలుసుకున్న మృతురాలి చిన్నమ్మ అయిన గిరిజాపురం చంద్రమ్మ ఘటన స్థలానికి చేరుకుని వైద్యం కోసం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆసుపత్రిలోని వైద్యులు అపస్మారక స్థితిలో ఉన్న సుజాతను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. గత కొంత కాలంగా భార్యపై అనుమానంతో మృతురాలు సుజాత ను తన భర్త శ్రీకాంత్ శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని కర్రతో కొట్టి గాయపరిచి హత్య చేసినట్లు మృతురాలి బంధువులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

## ఘనంగా రవి గౌడ్ జన్మదిన వేడుకలు



**యాలాల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి**

తాండూరు నియోజకవర్గం యాలాల మండల గోరేపల్లి మాజీ సర్పంచ్ రవి గౌడ్ జన్మదిన వేడుకలను తాండూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి... రవి గౌడ్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కృష్ణ కుమార్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, బండమీదిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు వడ్డే రాములు, శేఖర్ రెడ్డి, అక్కంపల్లి సీనియర్ నాయకులు నారాయణ, గోరేపల్లి రవీందర్ రెడ్డి తదితరులు శాలువాలు కప్పి బొకేలు జ్ఞాపికలు అందజేసి రవి గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు






# సాంకేతిక పరిజ్ఞానంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సేవలు అద్భుతం**

**-మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న**

**తాండూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి :-**

సాంకేతిక పరిజ్ఞానంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యమని లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమని తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ స్వప్న పేర్కొన్నారు. కళాశాలలోని విద్యార్థులకు 20 గంటల పాటు కృత్రిమ మేదస్స్,సాంకేతిక పరిజ్ఞానం మహిళా సాధికారిత అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఎంతోమంది విద్యార్థులకు ప్రేరేపణ కలిగిందన్నారు. తాండూరు పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, పీపుల్స్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలకు 20 గంటల అభ్యాసనా కార్యక్రమంలో భాగంగా కృత్రిమ మేధస్సును ఉపయోగించుకుని ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండి, ఆధునిక సమాజం కృత్రిమ మేదా శక్తితో సాంకేతిక పరిజ్ఞానంతో తల్లితండ్రులు పెద్దల పట్ల గౌరవంగా ఉంటు , స్వయం పోషకులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమమలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ జి. సంజీవులు, కార్యక్రమ నిర్వాహకురాలు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినటర్ బి. కళావతి, కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు విషాల, సత్యాలక్ష్మి, మమతా, శరీఫా, కిషన్, కృపాకర్ రెడ్డి, సంగమేశ్వర్, లక్ష్మణ్, ఎస్. మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గార్మి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణం ఆర్టీసీ డిపోలోని దర్గాలో శుక్రవారం జరిగిన గార్మి వేడుకల్లో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని, పూజలు చేసి దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అల్లా దయవల్ల పరిగి నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని, కుల మతాలకతీతంగా ఈ గార్మి పండుగ జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ వాడకం తో నష్టాలేంటి

**-పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**



**తాండూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కరణ్ కోట్ పోలీసుల ఆధ్వర్యంలో అయినెల్లి గ్రామ శివారులోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మొబైల్ వాడకంతో నష్టం ఏంటి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 21న నిర్వహించిన పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించమన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన అవి విద్యార్థులకు ప్రసాక బహుమతులు అందించామన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, సీనియర్ ఉపాధ్యాయుడు ప్రకాష్ గౌడ్, పలువురు ఉపాధ్యాయులు, పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలు పాటిస్తే బంగారు భవిష్యత్తు

**-అతివేగం త్రిబుల్ రైడింగ్ తో ప్రాణాలు పోతున్నాయి**

**-తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి**



**తాండూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి :-** పోలీసుల సూచనలు పాటిస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం రోజు ఓ వీడియో విడుదల చేసిన తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా యువకులు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వ్యక్తులతో పాటు అతి వేగంతోనే విలువైన ప్రాణాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. యుక్త వయసులో ఉన్న యువకులు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించకపోగా అతివేగంతో అదుపుతప్పి రోడ్డు ప్రమాద లకు గురి అవుతున్నారని చెప్పారు. దీంతో విలువైన ప్రాణాలు పోవడంతో పాటు కొంతమంది అవయవాలు సైతం కోల్పోతున్నారని హెచ్చరించారు. ఎంతో ఆశ పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాల్సిన యువకులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తు చేశారు. అంతే కాకుండా తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి రోజుకో వీడియోను విడుదల చేస్తూ ఎంతో విలువైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

# ఆలయాల్లో.. చోరీ చేసిన దొంగలు అరెస్ట్

## -జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు..



**కోహెడ అక్టోబర్ 25( ప్రజా జ్యోతి)**
ఈ నెల 24 బుధవారం, కోహెడ బస్టాండ్ వద్ద ఎస్ఐ పుల్ల అభిలాష్ వాహనాలను తనిఖీలు చేస్తుండగా.. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ ఎక్సెల్ పై, సముద్రాల వైపు నుండి కోహెడ వైపు వస్తుండగా.. పోలీసువారిని చూసి పారిపోతుండగా.. వారిని గమనించి అదుపులోకి తీసుకొని విచారించగా.. కోహెడ మండల పరిధిలోని, శనిగరం, చంచల్ చెరువుపల్లి, కూరెళ్ళ మరియు నాగ సముద్రాల గ్రామాలలో అలాగే చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, కొండాపూర్, గన్నేరువరం మండలంలో పలు చోట్ల, దొంగతనాలు.. గుడిలలో చేసినట్లుగా నేరం అంగీకరించారు. కోహెడ ఎస్ఐ పుల్ల అభిలాష్, నిందితులు జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించారు. నిందితులు..1). రేగుల శ్రీనివాస్ (31) తండ్రి వెంకటయ్య వేంకటేశ్వర పల్లి, 2). పెసరు పర్శరాములు (28) తండ్రి రాజయ్య కోహెడ, 3). శైక్ ఇమామ్ (75) తండ్రి మధర్ వేంకటేశ్వర పల్లి. రేగుల శ్రీనివాస్, తన స్నేహితుడైన పెసరు పరశురాములు ఇద్దరు కలిసి శనిగరంలోని పెద్దమ్మ దేవాలయంలో.. కూరేళ్ల గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం, చెంచల్ చెర్వుపల్లి లో సీతారామన్ సీతారామచంద్రస్వామి ఆలయంలో తలుపులు తాళం పగలగొట్టి గుడిలలోకి వెళ్లి దేవీ దేవతలను విగ్రహాల మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించారు. చిగురుమామిడి, గన్నేరువరం మండలాల్లో.. పలు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. వారు చేసిన దొంగతనాలు వచ్చిన డబ్బులను తాగుడుకు జల్సాలు చేసి వాడుకున్నారు, దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ అనే వ్యక్తికి ఇది మేము దొంగతనం చేసినాము అని తెలిపి అట్టి దొంగ సొత్తును అమ్మగా అతడు ఇచ్చిన డబ్బులతో శ్రీనివాస్ మరియు పరుశురాములను మద్యం తాగుతూ జలసాలు చేసినారు. వారు అమ్మగా మిగిలినటువంటి బంగారాన్ని చంచల్ చెరువు పల్లి గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో దొంగతనం చేసిన పుస్తెలను మరియు కూరెళ్ళ గ్రామంలోని ఎల్లమ్మ విగ్రహం మెడలో నుండి తీసిన పుస్తెలను అమ్మినటువంటి షేక్ ఇమామ్ నుండి రికవరీ చేసి కోర్టుకు అప్పగించడమైనది. ఇట్టి దొంగతనాలకు పాల్పడిన రేగుల శ్రీనివాస్ మరియు పెసరు పరశురాములను మరియు అటు దొంగ సొత్తును కొన్న షేక్ ఇమామ్ ను కోహెడ ఎస్.ఐ పుల్ల అభిలాష్ అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.

## కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ డే వేడుకలు



**హుస్నాబాద్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ పట్టణంలోని కేరళ హై స్కూల్ లో శుక్రవారం నర్సరీ నుండి ఫస్ట్ క్లాస్ వరకు విద్యార్థుని, విద్యార్థులు ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ డే వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలందరూ ఒక్కొక్క రకమైన వెజిటేబుల్స్ తో అలంకరించుకొని వాటికి సంబంధించిన చార్ట్స్ తో అలంకరించుకొని వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ చాలామంది పిల్లలు ఫ్రూట్స్, వెజిటేబుల్స్ కాకుండా ఫాస్ట్ ఫుడ్ కి,చిప్స్ కి అలవాటుపడి అనారోగ్య పాలవుతున్నారని కాబట్టి పిల్లలు చిన్నతనం నుండే ఫ్రూట్స్ మరియు వెజిటేబుల్స్ తిన్నట్లయితే వాళ్ళ శారీరక వికాసంలో దృఢత్వం కలిగి వారి పెరుగుదల చాలా బాగుంటుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెపోతు దొంగల రిమాండ్

**రాయపోల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి**
గొర్రెపోతు దొంగతనానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి దౌల్తాబాద్ మండల పరిధిలోని గో డుగుపల్లి గ్రామంలో ఈనెల 23న చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై శ్రీరామ్ దీప్ వివరాల ప్రకారం ఎలా ఉన్నాయి . గ్రామానికి చెందిన మంత్రి శ్రీనివాస్ అనే గొర్రెల కాపరి ప్రతిరోజు తన గొర్రెలను మేపుకొని సబ్ స్టేషన్ పక్కనే ఉన్న గొర్ల కొట్టంలో ప్రతిరోజు మాదిరిగానే 23 రాత్రి గొర్ల కొట్టంలో గొర్రెలను ఉంచారు 24 రోజున ప్రతిరోజు మాదిరిగానే తన గొర్రెలను చూసేసరికి గొర్రె పొట్టేలు కనిపించకపోవడంతో తోటి గొర్రెల కాపరని అడిగి తెలుసుకున్న ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో మంత్రి శ్రీనివాస్ ప్రియాత్ చేశారు. శుక్రవారం రామాయంపేట రహదారి పైన వాహన పరిశీలు నిర్వహిస్తుండగా ఇద్దరు యువకులు టీఎస్ 16 ఏడి 8051 హీరో హెూండా కంపెనీకి చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ వాహనంపై ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై గొర్రె పొట్టేలును మధ్యలో పెట్టుకొని రామాయంపేట వైపు ఆగమాగం వెళ్తుండగా వారిద్దరిని విచారించడం జరిగింది విచారణలో గొడుగుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గొర్లకోట నుండి దొంగతనంగా గొర్రె పొట్టేలును తీసుకెళ్లి అమ్ముకునేందుకు వెళ్తున్నామని చెప్పడంతో మంత్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గజ్వేల్ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఎస్ ఐ సాయిలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## అండర్ 19 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీకి యోగేందర్ ఎంపిక

**రాయపోల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.**
అండర్ 19 క్రికెట్ సిద్దిపేట జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జిర్కపల్లి యోగేందర్ ఎంపికైనట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మధు వాత్సవ పేర్కొన్నారు. శుక్రవారం మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన క్రికెట్ సెలక్షన్ కమిటీలో దౌల్తాబాద్ విద్యార్థి యోగేందర్ చూపిన ప్రతిభ సెలక్షన్ కమిటీ సభ్యులు జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. దౌల్తాబాద్ విద్యార్థి జిర్కపల్లి యోగేందర్ సెకండ్ ఇయర్ఎంపీసీ అండర్ 19 గేమ్ కు ఉమ్మడి మెదక్ జిల్లా కు ఎంపిక కావడం పట్ల కళాశాల తరఫున యోగేందర్ కు కళాశాల కళాశాల అధ్యాపకులు యోగేంధర్ కు అభినందనలు తెలిపారు
తెలుపుతూ కళాశాలకు మంచి పేరు తెస్తారని తను ఆటలో మంచిగా రాణించి మన కళాశాలకు మంచి గుర్తింపు తేవాలని ఆశిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమద్ శ్రీవత్సవ పేర్కొన్నారు. కాగా మండల కేంద్రానికి చెందిన యోగేందర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీకి ఎంపీకి కావడం పట్ల మండల క్రికెట్ అభిమానులు యువకులు ప్రజాప్రతిని అధికారులు అభినందనలు తెలిపారు.



## రామకోటి రామరాజును సన్మానించిన వాసవి క్లబ్

### కళా సేవలు అద్భుతం: క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారికి శేఖర్





**రాయపోల్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి**
అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా కళా రంగంలో 30 సంవత్సరాలనుండి వేలాది రకాలుగా వేలాది చిత్రాలను చిత్రించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు కళ అద్భుతం అన్నారు. చిత్రాన్ని చిత్రించి ఒక మంచి సందేశం ఇవ్వడం అయన గొప్పతనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు జగ్గయ్య గారికి శేఖర్, గంగిశెట్టి వెంకటేష్, గంగ రమేష్, సిరిపురం సత్యనారాయణ, తెరల రాజు, సిద్ది రామచంద్రం, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, బుస్సా నితిష్, మల్యాల వెంకటేష్, బెజగామ రాము, గార్గు దీపక్, గంగిశెట్టి భాస్కర్, గంప సాయికుమార్, గుడాల కిరణ్, ఎర్రం విక్రాంత్, సమన్వి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి





**హుస్నాబాద్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని శు క్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన గ్రంథాలయ భవనానికి మరో 30 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వాటితో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి త్వరలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తా మని తెలిపారు. అదేవిధంగా గజ్వేల్, దుబ్బాక, మీరుదొడ్డి లలో కూడా గ్రంథాలయాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.